# పక్షవాతంతో బాధపడుతున్న వ్యక్తి యేసును కలుసుకోవడం

## యేసుక్రీస్తు వారిని రక్షించగోరుతున్నాడని పిల్లలకు బోధించండి

క్రింద ఇవ్వబడిన పిల్లల అభ్యాస క్రియల నుండి వేటినైనా ఎన్నుకోండి.

**మార్కు 2:1-12** నుండి పక్షవాతంగల వ్యక్తి యేసును కలుసుకొన్న కథను ఒక పెద్ద అబ్బాయి/అమ్మాయి లేదా టీచర్ చెప్పాలి లేదా చదివి వినిపించాలి. వారిని రక్షించగల యేసును కలుసుకోవడానికి మన స్నేహితులకు మనమెలా సహాయపడగలమో ఈ కథ వివరిస్తుంది.

కథ చెప్పిన తర్వాత ఈ **ప్రశ్నలడగండి** :

- యేసు వచ్చాడని వారు విన్నప్పుడు ఏం చేశారు? (2వ వచనం చూడండి)
- రోగి స్నేహితులు అతన్ని యేసు దగ్గరకు తీసుకొని వెళ్ళడానికి ఏం చేశారు? (4వ వచనం)
- అతని స్నేహితులలో యేసు ఏం గమనించాడు? (5వ వచనం)
- మొదట రోగితో యేసు ఏమన్నాడు? (5వ వచనం)
- యేసు మాటలను గురించి ధర్మశాస్త్రోపదేశకులు ఏమని అలోచించిరి? (7వ వచనం)
- ప్రజల పాపాలను క్షమించగల శక్తి తనకుందని యేసు ఏ విధంగా చూపగలిగాడు? (10-12 వచనాలు)

యేసు పక్షవాయువు గలవాన్ని స్వస్థపర్చిన సంఘటనను మార్కు 2:1-12 ఆధారంగా **నాటికగా ప్రదర్శించండి.** నాటికను సిద్ధపర్చడానికి మీ సమయాన్ని పిల్లలతో వినియోగించండి. కథలోని అన్ని విషయాలను ప్రదర్శించనవసరంలేదు.

- **పెద్ద పిల్లలు లేదా పెద్దవారు** క్రింది పాత్రలు ధరించాలి.
  **కథకుడు:** కథ వివరించి మరియు పాత్రలు ఏమి చెప్పవలయునో వారికి సహకరించవలెను.
  **యేసు**
- **చిన్న పిల్లలు** క్రింది పాత్రలు ధరించాలి.
  **పక్షవాయువుగల వ్యక్తి**
  **నలుగురు స్నేహితులు**
  **ప్రజలు**
  **ధర్మశాస్త్రోపదేశకుడు**

### నాటిక, మొదటి భాగం, మార్కు 2:1-4

**కథకుడు :** కథలోని మొదటి భాగం (1-4 వచనాలు) చెప్పి, ఆ రోగి స్నేహితులు ఏమంటున్నారో వినండి అనాలి.

**మొదటి స్నేహితుడు :** యేసు ఆ ఇంటికి వచ్చాడు. మనం మన స్నేహితున్ని ఆయన దగ్గరకి తీసుకొని వెళ్దాం. ఆయన తప్పక స్వస్థపరుస్తాడు. (నలుగురు స్నేహితులు కలసి) అతన్ని మోసుకొని వెళ్ళినట్టుగా నటించాలి.

**రెండవ స్నేహితుడు :** కాని ఆ ఇంటి నిండా ప్రజలున్నారు. మనం లోపలికెళ్ళే వీలులేదు. ఎలా వెళ్దాం?

**మూడవ స్నేహితుడు :** మనం ఇంటి మీదికెక్కి పై కప్పులో రంధ్రం చేద్దాం తర్వాత తాళ్ళ సహాయంతో ఇతన్ని క్రిందికి దింపుదాం.

**నలుగురు స్నేహితులు :** కుర్చీమీద లేదా టేబుల్ మీద నిలబడి, ఇంటి పైకప్పు నుండి పెంకులు తీసినట్టుగా నటించాలి.

### నాటిక రెండవ భాగం మార్కు 2:5-7

**కథకుడు :** కథలో రెండవ భాగం చెప్పి "ప్రజలేమంటున్నారో వినండి" అనాలి.

**ప్రజలు :** ఒక్కొక్కరు ఇలా ఒక్కొక్క మాట అనాలి.

"చూడండి వారు పై కలో రంధ్రం చేస్తున్నారు"

"అరే నా మీద మట్టిపడుతుంది"

"అటు చూడండి! వారు ఎవరినో క్రిందికి దింపుతున్నారు?"

"అరే మన తలమీదనే దింపుతున్నారు"

"కొంచెం పక్కకు జరిగి చోటిద్దాం"

**పక్షవాయువుగల వ్యక్తి :** పడుకొని ఉండాలి.

**యేసు :** పైకి చూస్తూ స్నేహితులారా, మీ విశ్వాసం ఎంతటిదో చూస్తున్నాను" అంటూ క్రిందికి చూస్తూ ఆ వ్యక్తిని ముట్టుకొని "కుమారుడా నీ పాపాలు క్షమించబడ్డాయి".

**ధర్మశాస్త్రోపదేశకుడు (బోధకుడు) :** కోపంగా "ఇతడు పాపములను ఏలా క్షమించగలడు? అసలు తన్నుతాను ఏమనుకొంటున్నాడు?"

## నాటిక, మూడవ భాగం మార్కు 2:8-12

**కథకుడు :** కథలోని మూడవ భాగం (8-12 వచనాలు) చెప్పి "యేసు ఏమంటున్నాడో విందామా?" అనాలి.

**యేసు :** జనసమూహాన్ని ఉద్దేశించి "నేను పాపాలు క్షమించగలనని మీకు చూపిస్తాను" అని పక్షవాతంగల వ్యక్తితో "లే! లేచినడువు" అనాలి.

**పక్షవాతం గలవ్యక్తి :** ఎగిరి గంతులేస్తూ "దేవునికి స్తోత్రం నేను నడవగలుగుతున్నాను నాకు పక్షవాతం లేదు నా పాపాలు క్షమించబడ్డాయి.

**ప్రజలు :** "దేవునికి స్తోత్రం!" ఇటువంటి అద్భుతం మేమెన్నడూ చూడలేదు.

**కథకుడు :** నాటిక ముగిసిందని ప్రకటించి ప్రదర్శనలో సహాయపడిన వారందరికి కృతజ్ఞతలు తెలుపండి.

**ఒకవేళ మీ సంప్రదాయం అనుమతిస్తే** పిల్లలలో ఒకరు పెద్దలను ఈ విధంగా ప్రశ్నించాలి. "మన జీవితాలలో చెడు యొక్క ప్రభావం నుండి యేసు మనలను రక్షించగల ఇతర విధానాలేవి? (పెద్దలు ఉదాహరణలు చెప్పాలి)

ఆరాధనను నడిపించే నాయకున్ని సంప్రదించి, పిల్లల కొరకు క్రింది ఏర్పాట్లు చేయండి.

- ఆరాధన సమయంలో పెద్దల ముందు నాటిక ప్రదర్శించడానికి.
- ఈ పాఠం మొదటి భాగంలో ఇవ్వబడిన ప్రశ్నలను పిల్లలు పెద్దలనడగడానికి.
- పిల్లలు తాము వ్రాసిన కవితలు పాటలు లేదా ఇతర అంశాలు ప్రదర్శించడానికి.

**కవిత :** కీర్తన 25:1,2 మరియు 7 వచనాలను ముగ్గురు పిల్లలు ఒక్కొక్కరు ఒక వచనం చొప్పున కంఠతా చెప్పాలి.

యెహోవా, నీ దిక్కునకు చూచి నా ఆత్మను ఎత్తుకొనుచున్నాను.

నా దేవా, నీయందు నమ్మిక యుంచియున్నాను, నన్ను సిగ్గుపడనియ్యకుము

నా బాల్యపాపములను నా అతిక్రమములను జ్ఞాపకము చేసికొనకుము.

యెహోవా నీ కృపనుబట్టి నీ దయచొప్పున నన్ను జ్ఞాపకములో ఉంచుకొనుము.



ఒక మంచం యొక్క పటం గీయండి.

- చిన్న పిల్లలు దాన్ని చూస్తూ గీయడానికి పెద్ద పిల్లలు సహాయపడాలి. వారు ఆ పటాలను ఆరాధన సమయంలో పెద్దలకు చూపించవచ్చు.

- దేవుడు మనలను చెడు నుండి దాని పరిణామాలన్నింటి నుండి మరియు అనారోగ్యం నుండి ఎలా రక్షిస్తాడో ఈ పటం చూపిస్తుందని వివరించాలి. ఈ జీవితంలో ఇప్పుడు మనం శ్రమపడినా, యేసు మనకు ఒక నూతనమైన మంచి జీవితాన్ని ఇస్తాడు, అది నిరంతరం నిలుస్తుందని చెప్పాలి.

**కంఠత వాక్యం :** లూకా 19:10

దేవుడు ఎవరినైనా స్వస్థపర్చిన సంఘటనను తాము చూస్తే దానిని వివరిస్తూ పెద్ద పిల్లలు ఒక కవితనో లేదా పాటనో లేదా చిన్న కథనో వ్రాయాలి లేదా యేసు తమ హృదయాలలోకి ఎలా వచ్చాడో వివరిస్తూ వ్రాయవచ్చు.

**ప్రార్థన :** "ప్రియమైన ప్రభువా, చెడు లేదా పాపం కలిగించే క్రమంను అధిగమించగల నీ శక్తినిబట్టి నిన్ను స్తుతిస్తున్నాం. మీరు కొన్ని సార్లు మమ్మల్ని స్వస్థపరుస్తారు మరియు మా పాపాలను ఎప్పుడూ క్షమిస్తారు. మా హృదయాల నుండి చెడును, పాపాన్ని తొలగించినందుకు వందనాలు, మరణం తర్వాత కూడ నిలిచి ఉండే నిత్యజీవాన్ని ఇచ్చినందుకు వందనాలు. మేము చివరిగా మీతో ఉన్నప్పుడు, ఎలాంటి శ్రమఉండదని మేము ఎరుగుదుము."

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net